# నిను నమ్మినవారికెన్నడును

డా. తుర్లపాటి రాజేశ్వరి



వెల్లి పొద్దుపునల్లా ముదుపు కట్టనీయని తల్లే అయినా 'నమ్మిన వారికి నాశం' కలిగించని తల్లి! మధుర మోహనవల్లి ! కామిత కల్పవల్లి! 'అమ్మా' అని ఎలుగెత్తి పిలిస్తే "సుమేరు శృంగ మధ్యాన ఉన్నా కైలాసగిరిపై నటరాజు నృత్యకేళీ మహోత్సవంలో ఉన్నా "సిరించెప్ప" కుండా "తనతో వేంజేయు పదంబు చూడ"కుండా మహావిష్ణువు లాగ, ఆ కోలాహల సంరంభంతోనే – హాలాహలాన్ని గళాన నిలుపుకున్న ఆ నీలకంఠునితో అదాటున ప్రత్యక్షమై అమృత వర్షాన్ని కురిపించే మధుశాలినే !

కట్టు చేటు జోరుగా, ధర్మబుద్ధి దండిగా, పాపభీతి మెండుగా సాగిన నాటి తెలుగునాటి కథే యిది !

వరద వెల్లువలో పుట్టలో నుంచి బయటకొచ్చి, తన మీద కాలేసిన అభం - శుభం ఎరుగని వల్లిని మిన్నాగు కసిగా కాటేసిన మాట నిజమే ! అసలు కాటేయవలసిన మాటేనా ? అని ? ఆ చుట్టుపక్కల గొడ్డలి భుజాన్నేసుకుని కట్టెపుల్లల కోసం పొదల్లో తిరుగుతున్న హరి - అదే వాడుకలో అరెయ్యా - అరిగాడు - వల్లి 'అమ్మో' అని చేసిన ఆర్తనాదానికి వచ్చి వెంటనే విషాన్ని గరళ కంఠుడిలా నోటిలోనికి పీల్చుకుని - మళ్ళీ ఉమిసి చిన్నమ్మగారనబడే వల్లెమ్మని రక్షించిన మాటా నిజమే ! పూజారి శివయ్య కంటిదీపాన్ని - ఆ శుక్రవారం సంజెవేళ మలిగిపోనీయకుండా సంజెదీపంగా నిలిపిన వాడు అరెయ్య- హరే !

ప్రాణం నిలిపిన వేళ వల్లి అతడిని యౌవనంలోఉన్న ఇరవై యేళ్ళ హరి అనుకోలేదు; జీవనప్రదాత అనుకొంది! దుర్భరమైన అంతిమ ఘడియల్లో దేవుడే ఇలా దిగివచ్చాడనుకుంది. చుట్టూ పైపైకి వస్తున్న వరదనీరు! నీటిలో అరెయ్యా-తనే ! అతని భుజాల మీద తను! తనకి ఉపశమనం కల్గించటానికి, రక్షణ కల్గించటానికి అరెయ్య చేయనిసేవ లేదు.పాము కాటేసిన చోటుని నోటితో కొరికి, ఆ విషాన్ని పీల్చి ఉమ్మేసి వెంటనే తలమీద కట్టుకున్న గుడ్డని చింపి - గాయం మీద గట్టిగా బిగించి కట్టాడు. అంత సేపూ తను.. అమ్మో.... అయ్యో... అంటూనే ఉంది !

అతడేదో ఊరడింపు మాటలు అంటూనే చేయవలసిన పని చేసేశాడు.

ఆ తర్వాత ధీమాగా, తృప్తిగా 'మరింక పర్లేదు లెండి' అంటూ తన్ను అదాటున ఎత్తి భుజాల మీద కూర్చోబెట్టుకున్నాడు !

గాలిహోరుకి, వరదజోరుకి వోణీ ఎక్కడికి ఎగిరి పోయిందీ తెలీదు. వంటికి అతుక్కుపోయిన తడిసిన జాకెట్, లంగాలతో మిగిలింది తను ! క్షణం కింద ప్రాణభీతితో కొట్టుకుపోయిన తనలో పడుచుదనం కోరిక రెక్కలు విప్పుకుంటోంది ! తను చిన్నప్పటి నుంచి చూస్తున్న హరే - అరెయ్యా ! కాకపోతే ఇవ్వాళ వాతావరణం భిన్నంగా ఉంది. గాలి గిలిగింతలకి - వయసు పులకింతలకి - ఏదో కలవరం కలుగుతోంది ! పరువం మైకంలో తప్పటడుగు వేస్తే

వచ్చే శ్రావణమాసం
తను వెళ్ళ బోయే నడకుదురు
తను చేర బోయే అవధాని
పచ్చటి ఆకుల పెళ్ళి పందిట్లో
పసుపు మధు పర్కాలతో
పల్లవించే సిగ్గు దొంతరలతో
పక్కన కూర్చో గలదా?

పరువాన్ని మరువంలా భద్రంగా మొగిలి రేకులలో ముడిచి - కాబోయే భర్తకి ప్రణయ తాంబూలంగా అందించాలనే సంప్రదాయం - ధర్మం ఏవయ్యేను? పరువానికి పలుకొచ్చిందని - అడ్డూ - అపు లేకుండా - చూసేవారు లేరని అదుపు తప్పి చరిస్తే - అల్లారు ముద్దుగా అపురూప వల్లరిగా చిన్ననాటి నుంచి పెంచిన తండ్రి మర్యాదా, మప్పిదం ఏవయ్యేను? మన్ననతో మనువాడిన మగవాడిని చేరటం వేరు - తమకానికి లోనై - అరెయ్యకి తనువు నర్పించటం ధర్మం తప్పి చరించటం కాదూ?

తండ్రి పూజారి శివయ్యని సాక్షాత్తు ఆ మల్లమ్మకి ప్రతిరూపంగా భావిస్తారు ఊరిజనాలు ! ఏడాదికి మూడు నెలలు, ఏటి నడుమ పల్లండొంకలో మల్లమ్మ నీటిలో మునిగిన కాలాన - పెళ్ళైనా, పేరంటమైనా, కష్టమైనా సుఖమైనా శివయ్యకే నివేదించుకుంటారు. అలా.... ఆ కబురు ముగురమ్మల మూలపుటమ్మకి అందినట్లే భావిస్తారు! ఊళ్ళో

---

2005 రామాకవితల పోటీలో కన్సొలేషన్ బహుమతి కవిత.

# విషపు మొలక

ఓ చీకటి వెలుగుల మాధ్యమంలో.....
ఆశ నిరాశల దాగుడు మూతలలో.....
శ్వాస నిశ్వాసల లిప్తకాల మిథ్యలో....
ఓ అమృతం... అభాండం... వెనుక మరో హాలాహలం...
బీభత్స భయానకాల బ్రతుకున
వివక్షత సామాజిక దుర్నీతికి తెరలేపుతూంటే
భ్రూణ హత్య దుష్కృత్యానికి కృతికర్త అంటోంది
వార్త.... సానుభూతుల నతిక్రమించిన
ఆటవిక సంహారం అనాగరికానికి ఆలంబనగ నిలుస్తోంది.
చేతుల మధ్య విరియాల్సిన మాంసపుముద్ద
తల్లి గర్భానికే ప్రశ్నార్ధక మవుతూంటే
ఆత్మవంచన సభ్య సమాజానికి నేతృత్వం వహిస్తోంది.
నగరాలు.... నగరవాసులు అనాగరికాన్ని ఆశ్రయిస్తే
బొడ్డూడాల్సిన ఆడతనం
బొడ్డు రాయిగా మిగులుతోంది
అందల మెక్కాల్సిన పసికూన
రొమ్ముల పాల మడుగులో కొట్టుకుపోతూంటే
చిట్టాలలోని చట్టాలకు చెదపురుగు పడుతోంది.
గర్భస్థ శిశు పరీక్ష గొంతుకన వడ్లగింజ అవుతూంటే
అక్షర నిరాక్షరాలు సభ్యతకు నలుపురేఖల్ని దిద్దుతున్నాయి.
ఆడశిశువు సామాజికాన చతికిలబడుతూంటే
భ్రూణ హత్య మహాపాతకానికి ధారాపాత్ర కడుతోంది.
అత్తింటి ఆత్మ వధ దుర్విని కల్పనకి ప్రాకృతి అంటే
వరకట్నం బీభత్స గుండాలకి వరం అవుతోంది.
దురాగతాల దుర్నీతికి ఆడశిశువు అర్పిత మవుతూంటే
గర్భస్థ పరీక్ష మాతృత్వానికి మాతృకగ నిలుస్తోంది.
గర్భశోకం చాటు విషపుమొలక సమతుల్యాన్ని సమాధి
చేస్తూనే ఉంది.

-వడలి రాధాకృష్ణ

కొత్త దంపతుల నిశ్చయ తాంబూలాలు, పెళ్ళి – ఏ శుభకార్యమైనా – ఆ దక్షిణ – తాంబూ లాలు అన్నీ శివయ్యకే ! ఆయన పాదాలకి వంగి, దణ్ణం పెట్టి – ఆశీస్సులందుకుంటే అమ్మతల్లి ఆశీర్వదించినట్లేనని జనుల విశ్వా సం. గుడితలుపులు తెరిచి ఉన్న రోజుల్లో కూడా మంచీ – చెడ్డా శివయ్యకి చెప్పాకే – గుడికెళ్ళి అమ్మ దర్శనం చేయటం ! తండ్రి కూడా గుడి తలుపులు మూసిన దినాలలో తమ ఇంట్లో దేవతార్చన పెట్టె ముందు ఏకాగ్రతతో కూర్చుని – ఆ మాతంగకన్యకే అన్నీ నివేదించే వాడు !

వయసుకీ – మనసుకీ జరుగుతున్న హోరా హోరీ పోరులో వల్లి ధర్మసంకటంలో పడింది ! పెళ్ళి దగ్గరపడుతున్న తరుణంలో ఈ సంఘటన !

పెళ్ళిని వల్లి రంగురంగుల ఇంద్ర ధనస్సులా ఊహించుకుంది. అందులో ఆమె తప్పేమీ లేదు – ఆ మధురోహలు వయసిచ్చిన వరం! వల్లి తల్లి చిన్నప్పుడే మరణించటంతో ఆమె తండ్రి ఎత్తు బిడ్డగా పెరిగింది. ఆమెకి చిన్నప్పటి నుంచి ఆంక్షలు పెట్టినవారెవరూ లేరు. కానీ నడకుదురు నుంచి పెళ్ళి చూపులకి పెళ్ళివారు వస్తున్నారని తెలిశాక ఎదురింటి మామ్మగారు వల్లికి కొన్ని బుద్ధులు చెప్పింది. పెళ్ళివారి ముందు పెద్దగా నవ్వకూడదని, తలదించి సిగ్గుపడుతున్నట్లు కూర్చోవాలని అందుకు వల్లి ఎందుకనీ? అని ప్రశ్నిస్తే ఆడ పిల్లలు పెద్దయ్యాక వినయంగా ఉండాలట! మామ్మ గారి మాటల్లో వల్లి కర్థమైందేమిటంటే పెళ్ళయ్యాక మొగుడెలా చెబితే అలా ఉండా లని! ఆ మరునాడు వల్లి మామ్మ గారింటికి వెళ్ళినపుడు ఆవిడ కోడలు శారదమ్మ ఉంది. శారదమ్మ తెల్లగా పాలిపోయి నట్లుంటుంది. ఎప్పుడూ వెలసిన చీరలే కడుతుంది. ఆమె నవ్వుతూ కళకళలాడుతూ ఉండగా వల్లి ఎప్పుడూ చూడలేదు. వల్లి ఆమెని పిన్నీ అని పిలుస్తుంది.

'పిన్నీ.... పెళ్ళయ్యాక మామ్మ నన్ను నవ్వకూడదంటుందేం?"

ఎప్పుడూ నవ్వని శారదమ్మ ముఖం లో నవ్వు మెరుపులా మెరిసింది. 'అలా భయపడకే! కాకపోతే నీ అదృష్టాన్ని బట్టి ఉంటుంది" అంది శారదమ్మ.

"చూడే వల్లీ... మీ బాబాయితోనూ కష్టమేనమ్మా.... కోపిష్ఠి మనిషి. ఏదో అంటూ ఉంటాడు – ఆ నిమిషానికి జవాబు చెప్పకుండా ఉండటం అలవాటు చేసుకున్నా.. అందులోనూ నాకు పిల్లలు లేరయ్యే....." శారదమ్మ గొంతులో విషాదం ధ్వనించింది. పిల్లలు లేక పోవటంతో శారద పిన్ని తప్పేమిటో వల్లికి అర్థం కాలేదు. ఆ విషయమే ఇంకా శారద పిన్నితో మాట్లాడుదామనుకుంది వల్లి! ఇంతలో మామ్మ గారొస్తుంటే సంభాషణ అంతటితో ముగిసింది. ఈ ఆలోచనలు పెళ్ళంటే భయాన్ని కలిగిస్తుంటే...... ఈ వరద వెల్లువలో ఈ పరిస్థితి! ఇంకా కాసేపటికి ఏమి కానుందో! గాలికి పెద్ద చెట్లు భయంకరంగా ఊగుతున్నాయి. "అరెయ్యా....." అనే మాటలు ఆమె నోటినుంచి వెలువడ్డాయి.

'ఏటమ్మా' అన్నాడు హరి !

'ఎందాక... ఇలా..–" వల్లి గొంతులో సన్నటి వణుకు !

అప్పటికే హరికి చిన్నమ్మగారి వేడిశ్వాస – ఆ నీటి ముంపులో వంటికి సంకేత మందిస్తోంది ! ఆమె పదహారేళ్ళ పరువం పరిమళాలు హరిని అదుపు తప్పిస్తున్నాయి. "ఏటీ.... సిత్రం – మల్లెమొగ్గలాంటి చిన్నమ్మ – వల్లెమ్మ.... పూజారింటి చిన్నది. ఆయమ్మ దారంట నడుత్తుంటే ఆ నడకలు సూసి కాలికి దణ్ణమెట్టాల్సిన వోడేతను ! పున్నమి సెంద్రుని లాంటి ముకంలో ఆ సూర్యబింబాన్ని తలెత్తి సూత్తానికైనా తగినోడు కాదుతను." తన తాతలు – తండ్రులూ – అందరూ ఆరు రోడ్డమ్మట వత్తంటే భయభక్తులతో దూరంగా తొలగాల ! అనుకోని ఆపదొత్తే ఆరికిసెప్పుకోవాలంటే యెల్లి దూరంగా నులుసోవాల !

ఏంట్రా వచ్చావంటే సేతులు కట్టుకుని తెలుపుకోవాల !


అంతే కాని ఆరి మీద, ఆరింట్లో ఆడోరిమీద సెయ్యి యెయ్యడమా? కళ్ళు పేలిపోవూ? బంగారు బొమ్మ యీ వల్లెమ్మని మోయటం గమ్మత్తుగా ఉంది. సిత్రంగా ఉంది! తన శరీరం – మనసూ అదుపు తప్పుతున్న ట్టుంది. "భగవంతుడా...... నాకేటి యీ పరీచ్చ...." అనుకున్నాడు హరి ! వరదనీరు అంతకంతకూ పెరుగుతుంటే అడుగు తీసి అడు గెయ్యటమే కష్టంగా ఉందతనికి !

అంతా మసక, మసకగా, చీకట్లు కమ్ముతున్నట్లుగా ఉంది. అతను ఇంటి నుంచి బయల్దేరిన సమయానికి – ఇప్పటికీ చూసు కుంటే..... ఇంత తొరగా సీకటైందా.... లేక తన కళ్ళకీ సీకట్లు కమ్మాయా? "మేఘాలు ఆకాశాన్ని అల్లేసినట్లుంది... అంతే... లేకపోతే తనే కళ్లుండీ చూడలేకపోతున్నాడా? ఇంతకీ ఈ చిన్నమ్మ వల్లెమ్మని కన్నెపిల్లగా – నడ కుదురు అవధాని కాబోయే భార్యగా పూజారి శివయ్య ముద్దుల కూతురిగా జాగర్తగా ఊరు చేర్చగలడా ? మంచీ మరియాదా నిలిసేనా? తల్లి మల్లమ్మ పరీచ్చకి నిలువ గలనా?" అను కున్నాడు హరి.

"అరెయ్యా...." మళ్ళీ వల్లి పిలుపు.

"అమ్మా.."అన్నాడు హరి!

"అమ్మ...." తనలో తను అనుకున్నట్లు పైకి అంది వల్లి. బురదతో కలిసిన మట్టి నీటితో వళ్లంతా బంక, బంక....



మనసంతా చెడ్డ ఆలోచనలతో గజి,బిజి...! తన ఆలోచనల మీద తనకే కోపం, ఏవగింపూ కలిగాయి. మిమ్మల్ని ఎప్పుడూ పిలిసేది అలాగే కదా ! మీరు చిన్నమ్మ గోరు – అయినా ఆ మల్లమ్మ తర్వాత మా ఈ వల్లమ్మే కదా ! హరి గొంతులో స్థిరత్వం. ఇవాళ నేను మోదుగాకుల కోసం ఈ అడవులంట బడి రావటం ఏవిటి? ఈ వరద నీరు ముంపులో చిక్కడం ఏమిటి?ఆ పాము కాటేయడం– నువ్వు తారసపడి ఆ విషాన్ని శివుడిలాగ నోటితో పీల్చడమేమిటి? తలుచుకుంటే ఆశ్చర్యమేస్తోంది.. నువ్వు సమయానికొచ్చి కాపాడక పోతే నేనీ వరదలో పాము కాటుకి చచ్చిపోయే దాన్ని.... నువ్వు నన్ను రక్షించావు. ప్రాణదాతవి! అంది వల్లి. ఆమె ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. కళ్ళకి కప్పిన పొరలు మెల్లమెల్లగా వీడిపోతున్నాయి. చెదిరినమనసుని కూడదీసుకుంటోంది.

"నేనెవుడిని... శివుడాననలేకపోతే సీవైనా కుట్టదంతారు ! అంతా ఆ దేవుని దయ"

పైకి చూశాడు ! కప్పుగా ఉన్న ఆకాశం మరీ నల్లగానూ లేదు – తెల్లగానూ లేదు... నలుపూ – తెలుపుల నేత చీరలో అక్కడక్కడా మెరుస్తున్న తారకలు ! భుజాలమీద చిన్నమ్మ బరువుతో తల సరిగ్గా ఎత్తలేని స్థితి ! అయినా కష్టం మీద తలెత్తి చూశాడు. ఆకాశం గుడ్లురిమి తన వంక చూస్తున్నట్లుంది. ఆకాశంలో రెండు పెద్ద నిప్పు కణికలు !

ఉండీ ఉండీ ఆకాశం పెద్దగా ఉరుము తోంది. హడావిడిగా పరుగులు తీస్తున్న కొండ వాగులు. ప్రచండమైన గాలికి ఊగుతున్న చెట్లు.... నీట్లో కొట్టుకొస్తున్న గడ్డీ – గాదరా !

"ఎంత సేపిలా నన్ను మోస్తావ్" అన్నది వల్లి!

ఇలా అతని భుజాల మీద కూర్చో వటం మొహమాటంగా ఉంది. దిక్కు తోచని నిస్సహాయస్థితి! ఒక్క పక్క పాము కాటేసిన చోట సలుపు. ఇంటికెళ్ళాక... మందు రాయించు కోవాలి. లేదంటే వెంటనే పసుపైన రాయాలి ! మండినా తెరిపినిస్తుంది. వరద వెల్లువలాంటి చెడ్డ ఆలోచనలని మందలించి తరిమేస్తోంది! పోవలసిన ప్రాణం నిలిచింది. ఆ కాపాడిన వాడు హరి! ఈ వరదనీటిలో తన నెత్తుకొని నడవటం కాదు... ఈదుతున్నట్లున్నాడు.... నిజం ఇవాళ ఇతను తను ప్రతిదినం చూసే హరికాదు ! గంగను తలమీద ధరించిన సదాశివుడు ! అయితే తను గంగా ?గంగ తన నీటి ప్రవాహంతో చనిపోయిన వారిని కూడా సజీవులినిగా చేసే శక్తి శాలిని ! పరమ పావని! మరి తనో !...?

వరదనీటిలో ఎక్కడనుంచో కొట్టు కొస్తోంది ఒక పాము. మళ్ళీ భయంతో పెద్దగా "అరెయ్యా...." అని అరిచింది.

"ఎందుకమ్మా... భయం అది సచ్చిన పాము... మీరు కూస్త లెగండి... ఆ... ఆ... సూడండిప్పుడు" అన్నాడు హరి.

భుజాలవరకూ నీటిలో హరి... అతడి భుజాలమీద తను ! మెడలో పాము. ఇప్పుడు వల్లికి హరి సాక్షాత్ భగవంతుడిలా తోస్తున్నాడు! మనసు ప్రశాంతస్థితికి వస్తోంది. ఊహలన్నీ... గాలికి ఆకాశంలో కదులు తున్న మేఘాల్లా తేలి పోయాయి !

ఉన్నట్టుండి ఆమెకి తండ్రి చదివే శ్లోకం ఒకటి గుర్తుకొచ్చింది. ఆ శ్లోకం "కిమ్ అస్తిమాలా?" అని ప్రారంభమౌతుంది. అది తిక్కన మహాకవి రాసిన శ్లోకమట ! శివకేశవ స్వరూ పాన్ని కవిగారు వర్ణించాదని వల్లికి శివయ్య చెప్పేవాడు! తండ్రి నిత్యం ప్రార్థించే ఆ దైవమే ఇలా ప్రత్యక్షమై తనని రక్షించాడని వల్లి భక్తి భావంతో వివశురాలైంది!...

"నువ్వు హరిహరనాధుడివి అరెయ్యా" అంది వల్లి.

"ఏటమ్మా... ఏట న్నారూ..." అర్థం కాక విస్తు బోవటం హరి వంతైంది !

నీరు తీసిన చోట వల్లిని దింపాదు హరి!

"అమనం... అరెయ్యా... నీ పేరు హరి అంటే విష్ణువు... కానీ నువ్వు ఇవాళ శివుడి లాగా విషాన్ని మింగావ్. పాముని మెడలో వేసుకున్నావ్. నన్ను రక్షించి నీ భుజాల మీద మోసుకు తీసుకొచ్చావ్ ! అందుకే నాకు నువ్వు శివకేశవ స్వరూపుడిలా కనిపిస్తున్నావ్...." అంటూ అతడి పాదాలకి నమస్కారం చేసి ఊళ్లోకి నడిచింది నవమల్లిక వల్లి !

ఈ అమ్మ మాటలేటో సిత్రం... నా కాళ్లకేటీ దణ్ణవెట్టటం.." అనుకున్నాదు అరెయ్య అటు చూస్తూ !

కనుచూపు మేరలో ఊరు కన్పిస్తోంది. ఇండ్లలో వెలుగుతున్న దీపకాంతులు ! పైకి చూస్తే – అప్పటివరకూ ఉరిమి ఉరిమి అలసి పోయిన ఆకాశం ఇప్పుడు ప్రశాంతంగా ఉంది – లేత నీలం రంగు వస్త్రంపై మెరిసే తారకలు! తెల్లటి వెన్నెల్లో స్వచ్ఛంగా నవ్వుతున్న చంద్రుడు! హరి ఉత్తరీయం రొమ్ము భాగాన్ని కప్పగా ముందుకు నడుస్తోంది వల్లి ! వల్లమ్మే!

## ప్రతాప నానీలు

కాలుతూ వెలుగిస్తున్న కొవ్వొత్తిపై
కాస్తయినా కృతజ్ఞత చూపం
కరెంటు రాగానే 'ఉఫ్'మని ఆర్పేస్తాం
అదే మనమంటే మరి!

చెట్లు శిశిరానికి
నిరసన వ్యక్తం చేస్తున్నాయి
మౌనంగా ఆకులు రాలుస్తూ
నగ్న ప్రదర్శన చేస్తున్నాయి !

మనకెవరన్నా ముందుంటేనే
మనం వెనక నడుస్తాం
మనం ముందుండాలనుకున్నప్పుడే
మనకి స్పష్టమయిన ధ్యేయమున్నట్టు !

పిల్లి ఎదురుపడితే అపశకునం
తీతువు అరిస్తే అశుభం
అన్నీ తెలిసినట్టు చెప్పే నువ్వు
అందరికీ శుభం చేకూర్చే పని చెయ్యవేం?

– ప్రతాప వెంకటసుబ్బారాయుడు